# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు





**వారి కుటుంబాల ఆర్థికా అభివృద్ధికి చేయూత**
**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్**
**టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం జరిగిందని వారు అన్నారు. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా మరో 71 మంది మహిళలు ఉద్యోగంలో చేరడం జరిగింది అని తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని సందర్శించిన. ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళకు తన అభినందలు తెలియజేస్తు న్నానని, మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది, ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారు, సమాజంలో మరింత గౌరవం గుర్తింపు లభిస్తోంది,ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్ప ఆర్థిక భరోసా ఇస్తున్నట్టు అని ఆయన అన్నారు. ఇటీవల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి మరియు ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఉద్యోగాలలో చేరారు అని,ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళు న్నారని, ఇంత మంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగిస్తామని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మ్యాచర్ పై అవగాహన

**మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ.**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత మ్యాచర్ ను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు 2389, దొడ్డు వడ్లు 2369 ధరలను కల్పిస్తుందని చైర్ పర్సన్ చెప్పడం జరిగింది.

## సౌదీ అరేబియాలో హైదరాబాద్ కి చెందినవారు మరణించడం విషాదకరం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఎమ్మెల్యే కసిరెడ్డి రెడ్డి నారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నారన్న సమాచారం మరింత కలచివేస్తోంద ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉండడం హృదయాన్ని మరింత కలతపెట్టే విషయమని విచారించారు ప్రాణాలు కోల్పోయిన వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ బాధిత కుటుంబాలకు ఈ కష్ట సమయంలో భగవంతుడు ధైర్యం ఇవ్వాలని మండల అధ్యక్షుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శివాలయంలో అన్నదానం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్ కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయమైన (చంద్రమౌళీశ్వర స్వామి) శివాలయంలో సోమవారం కమాన్ పూర్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్, సలహాదారు తోట శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కోలేటి శేఖర్, ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్, కోశాధికారి మరాల రాజన్న, కోలేటి సతీష్, అప్పల మహేష్, కోలేటి రాజేంద్రప్రసాద్, మాదూరి చందు, సునీల్, గుల్లం సతీష్ తో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కుల బాంధవులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్టీలపై ప్రభుత్వాలు చేస్తున్న కుట్రపూరిత ప్రయత్నాలు మానుకోవాలి

**ఎస్టీ సెల్ నాయకుడు ఐక్యత ఫౌండేషన్**
**సభ్యుడు మల్లేష్ నాయక్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాలు మండలంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు మల్లేష్ నాయక్ మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే కుట్రపూరిత ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, మాజీ మంత్రి రవీందర్ నాయక్ పిలుపు మేరకు ఢిల్లీలో తమ గళం విపేందుకు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం అని మల్లేష్ నాయక్ అన్నారు. అదే విధంగా, సోదరులుగా సమానులైన ఆదివాసులు మరియు బంజారా సమాజాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్న ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపు రావు , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అండ్ కో. వంటి వ్యక్తుల పై రాయకుండా చర్యలకు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాధానం ఇవ్వడానికి ఈ కార్యక్రమంలో పాల్గొనబడడం జరుగుతుంది అన్నారు.

# కల్వకుర్తి పట్టణంలో ప్రజానాట్య మండలి జిల్లా మహా సభలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూలు జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలు కల్వకుర్తి పట్టణం లో యూ టి ఎఫ్ భవన్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహ హాజరై , మాట్లాడుతూ.. ప్రజానాట్య మండలి ప్రజల చైతన్యం కోసం ఎన్నో కళారూపాలు రాసి, ప్రదర్శనలు ఇచ్చి ప్రజలలో భాగమై పనిచేస్తుందని అన్నారు. ప్రజా కళాకారుడు అందెశ్రీ కి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కాక ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను, అపోహలను తొలగించి విజ్ఞానవంతులుగా మార్చాల్సిన బాధ్యత కళాకారులుగా మనపై ఉందని అన్నారు. యువత మద్యానికి,చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని అన్నారు. నూతన కమిటీ ఎన్నిక. జిల్లా అధ్యక్షులు – నల్లవెల్లి .వెంకటేష్ ప్రధాన కార్యదర్శి రాసమల్ల లక్ష్మయ్య గౌరవ అధ్యక్షులు జగన్ఉపాధ్యక్షులు. నిరంజన్, మురళి, విజయ్., రవి సహాయ కార్యదర్శులు. లక్ష్మమ్మ, రాము,రాఘవ, బాబు, భీం రాజు. సభ్యులుగా. సరస్వతి, సుధాకర్,సత్యం,శ్రీను,మల్లేష్, లక్ష్మణ్, రామచంద్రయ్య, పాలది రేణుక. తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవ్ సేఫ్ బీ సేఫ్!... సేఫ్‌గా గమ్యాన్ని చేరండి...

**రాంగ్ రూట్ ప్రయాణంపై మందమర్రి పోలీసుల కఠిన చర్యలు 25 ద్విచక్ర వాహనాలు సీజ్**

**రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజలు నిబంధనలు పాటించాలి**

**: మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు డ్రైవ్ సేఫ్ బీ సేఫ్!... సేఫ్‌గా గమ్యాన్ని చేరండి... నినాదం తో మందమర్రి పోలీసులు రోడ్డు భద్రతకు భంగం కలిగించే వాహనదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా, గత నాలుగు రోజులుగా బురద గూడెం మరియు అందుగులపేట జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో, నిబంధనలను ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం మంచిర్యాల ఆర్డీవో (ప్రాంతీయ రవాణా అధికారి) కార్యాలయానికి నివేదించడం జరిగింది.

ఈ సందర్భంగా, సీఐ మాట్లాడుతూ... “ప్రజలు వాహనాలు నడిపే సమయంలో తమ భద్రతతో పాటు ఇతర వాహనదారుల, ఇతరుల భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి” అని స్పష్టం చేశారు.

**షార్ట్ కట్ వద్దు:**

వాహనదారులు తొందరగా గమ్యం చేరుకోవాలని షార్ట్ కట్ మార్గాలలో ముఖ్యంగా జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వలన జరిగే తీవ్ర ప్రమాదాలను గుర్తించాలి.

**నిబంధనల ప్రకారం ప్రయాణం:**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, సరైన మార్గంలోనే ప్రయాణం చేయాలి. సీఐ ఈ సందర్భంగా వాహనదారులను హెచ్చరించారు. “ప్రజల భద్రతకు ముప్పు కలిగించే విధంగా రాంగ్ రూట్‌లో వచ్చే ఏ వాహనాన్ని కూడా మందమర్రి పోలీసులు ఉపేక్షించరు. ఇక ముందు కూడా రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి, పోలీసులకు సహకరించాలని మందమర్రి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## టెట్ విధానాల్లో లోపాలు బయాలజీ అభ్యర్థులకు అన్యాయం

**(గంగవరం రామకృష్ణారెడ్డి )** ప్రస్తుతం ప్రభుత్వం విద్యా నాణ్యత పెంపు కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమే. ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరంతరం వ్యాసంగం కొనసాగిస్తూ, విద్యార్థులకు పోటీ శక్తిని పెంచే విధంగా పనిచేస్తారని అందరికీ తెలిసిందే. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు కూడా పోటీ వాతావరణంలో ఉండేందుకు ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో, ఉపాధ్యాయులకు కూడా టెట్ తప్పనిసరి చేయడం విద్యావ్యవస్థలో ఒక మంచి మార్పు అని నేను భావిస్తున్నాను. అయితే, ఈ విధానాల్లో ఒక ప్రధాన లోపం స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో బయాలజీ (బైపీసీ) చదివిన ఉపాధ్యాయ అభ్యర్థులకు టెట్ పరీక్షల్లో గణిత భాగం తప్పనిసరి చేయడం తీవ్రమైన అన్యాయం. బైపీసీ విద్యార్థులు పది తరగతి తరువాత గణితాన్ని కొనసాగించరు. అలాంటి వారికి ఎంపీసీ విద్యార్థులతో సమానంగా గణిత ప్రశ్నలు పెట్టడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం సైన్స్‌లో భాగంగా మ్యాథ్స్‌ను చేర్చాలని భావించడం ఒప్పేందుకు వీలున్నా, ఎన్ సి ఆర్ టి బోధన విధానాలు బైపీసీ ఎంపీసీగా విభజిస్తే, పరీక్షను మాత్రం ఒక్కటిగా నిర్వహించడం అసలు సమస్య. ఈ విధానం వలన వేలాది మంది ప్రతిభావంతులైన బయాలజీ ఉపాధ్యాయులు ఉద్యోగ అవకాశాల నుండి వెనుకబడే ప్రమాదం ఉంది. విద్యలో పట్టు సాధించాలని ప్రభుత్వ ఉద్దేశం ఉన్నప్పటికీ, పరీక్షా నిర్మాణం ప్రతి వర్గం విద్యార్థుల విద్యాభ్యాస పద్ధతులకు అనుగుణంగా ఉండాలి. ఇంటర్మీడియట్ నుంచే గణితాన్ని వదిలేసిన అభ్యర్థులకు గణితాన్ని ప్రధాన అర్హతగా పరీక్షించడం న్యాయసమ్మతం కాదు.

**అందుకే నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను:**

బైపీసీ అభ్యర్థులకు వేరు ప్రశ్నాపత్రం లేదా వేరు అర్హత విధానం అమలు చేయాలి. ఇలా చేయడం వల్ల ఉపాధ్యాయుల ఎంపికలో న్యాయం జరిగి, విద్యార్థులకు నిజమైన నిపుణులు బోధించే అవకాశం లభిస్తుంది. విద్యకు న్యాయం జరగాలంటే, ఉపాధ్యాయులకు ముందుగా న్యాయం జరగాలి. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాలని నేను కోరుకుంటున్నాను.

## వరి కోత మిషన్ లో పడి రైతు మృతి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రమాదవశాత్తు వరి కోత మిషన్ లో పడి రైతు మృతి చెందినట్లు పెద్ద మందడి ఎస్సై శివ కుమార్ తెలిపారు, పోలీసుల కథనం ప్రకారం వనపర్తి మండలం అంకూర్ గ్రామానికి చెందిన రాకాసి శ్రీనివాస్ రెడ్డి (45) పెద్దమందడి మండల శివారులోని తన వ్యవసాయ పొలంలో వరి కోత మిషన్ తో వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ లో పడి అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలిపారు, మృతునికి భార్య జానకి కుమారుడు కుమార్తె ఉన్నట్లు ఆయన తెలిపారు,


## కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టు కింద వన భోజనాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున వన భోజనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పురుషులు కలిసి సామూహిక బోజనాలు చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోనీ వివిధ వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో హైదరాబాద్ కి చెందినవారు మరణించడం విషాదకరం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నారన్న సమాచారం మరింత కలచివేస్తోందని మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు మహిళలు, చిన్నారులు ఎక్కువగా ఉండడం హృదయాన్ని మరింత కలతపెట్టే విషయమని విచారించారు ప్రాణాలు కోల్పోయిన వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ బాధిత కుటుంబాలకు ఈ కష్ట సమయంలో భగవంతుడు ధైర్యం ఇవ్వాలని మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

